## గ్రూప్స్ పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ

**సిద్దిపేట రూరల్, మే 13, ప్రభాతవార్త:** సిద్దిపేటలోని టిఎస్ ఎస్సీ స్టడీ సర్కిల్‌లో గ్రూప్ 1,2,3,4, ఆర్ఆర్‌బి, ఎస్ఎస్‌సీ, బ్యాంకింగ్ తదితర పోటీ పరీక్షలకు ఉచితంగా 5 నెలల పాటు ఫౌండేషన్ కోర్సు ద్వారా శిక్షణ ఇవ్వడం జరుగుతుందని జిల్లా ఎస్సీ అభివృద్ధిశాఖ అధికారి కవిత, టిఎస్ ఎస్సీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ డాక్టర్ శ్రీకాంత్‌లు తెలిపారు. సిద్దిపేట, మెదక్, సంగారెడ్డి జిల్లాలకు చెందిన పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న ఎస్సీ, ఎస్టీ,బీసీ, మైనార్టీ విద్యార్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. మే 14 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. ఈనెల 21న ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఎంట్రెన్స్ పరీక్షను నిర్వహించడం జరుగుతుందన్నారు ఎంట్రన్స్ పరీక్షలో మెరిట్ అధారంగా ఎంపిక చేయబడిన వంద విద్యార్థులకు జూన్ 1 నుంచి అక్టోబర్ 31 వరకు ఉచిత శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. శిక్షణ కాలంలో వివిధ సబ్జెక్టులలో నిష్ణాతులైన అధ్యాపకులచే ఉచిత బోధన, ఉచిత భోజనం, హాస్టల్ వసతి కల్పించడం జరుగుతుందన్నారు. అసక్తిగల అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలన్నారు.

మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట

వార్త

## ప్రజా ఆరోగ్యానికి పెద్దపీట వేస్తున్న మంత్రి హరీష్‌రావు

**సిద్దిపేట రూరల్, మే 13, ప్రభాతవార్త:** రాష్ట్రంలో అంధత్వ నివారణే లక్ష్యంగా సిఎం కెసిఆర్ ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని అమలు చేస్తున్న కంటి వెలుగు పథకం దేశానికే ఆదర్శంగా నిలిచిందని కౌన్సిలర్ కాటం శోభరఘురామ్ అన్నారు. మంత్రి తన్నీరు హరీష్‌రావు ఆదేశాల మేరకు పట్టణంలోని 42వ వార్డులో నిర్వహించిన కంటి వెలుగు శిబిరం విజయవంతంగా ముగియడంతో శనివారం కంటి వెలుగు శిబిరంలో పాల్గొన్న వైద్యులు, సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లు, అశ కార్యకర్తలు, మున్సిపల్ సిబ్బందిని స్టీల్ జెగ్గులు, టవలలతో ఘనంగా సత్కరించి మాట్లాడారు. వార్డులో 18 యేండ్లు నిండిన ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకోవడం జరిగింది. కంటి అద్దాలు అవసరం ఉన్న వారికి వెంటనే ఉచితంగా అందించడం జరిగిందన్నారు. మంత్రి హరీష్‌రావు పేదల అరోగ్యమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారని తెలిపారు. ప్రభుత్వ అసుపత్రుల్లో పేదలకు మెరుగైన వైద్యం అందించడానికి సకల సౌకర్యాలు కల్పిస్తున్నారని తెలిపారు. పేదలు ప్రైవేటు అసుపత్రులకు వెళ్లి డబ్బులు ఖర్చు చేసుకోకుండా ప్రభుత్వ అసుపత్రులను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## రూ.2.60 కోట్లతో కల్వర్టు పనులకు శ్రీకారం

**కంది, మే 13, ప్రభాతవార్త:** మండలంలోని ఇంద్రకరణ్ గ్రామ శివారులో 2.60కోట్ల రూపాయలతో కల్వర్టు నిర్మాణానికి శనివారం రాష్ట్ర చేనేత కార్పోరేషన్ డెవలప్‌మెంట్ చైర్మన్, సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు చింత ప్రభాకర్ భూమి పూజా కార్యక్రమాలు నిర్వహించి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్బంగా చింత ప్రభాకర్ మాట్లాడుతూ కల్వర్టు నిర్మాణం పనులు పూర్తయితే అటుగుండా ప్రయాణించే వాహనచోదకులకు, ప్రజలకు సౌకర్యం కల్గుతుందన్నారు.గ్రామ సర్పంచ్ వేణువర్ధన్‌రెడ్డి, ఎంపిపి అధ్యక్షురాలు సరళ, జడ్పీటిసి సభ్యులు కొండల్‌రెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ నరహరిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వాకింగ్, యోగ, రన్నింగ్ జీవితంలో భాగస్వామ్యం చేసుకోవాలి : అడిషనల్ డీసీపీ



5కే రన్‌లో పాల్గొన్న పోలీసు అధికారులు, సిబ్బంది

**సిద్దిపేట రూరల్, మే 13, ప్రభాతవార్త :** ప్రతి ఒక్కరూ వాకింగ్, యోగ, రన్నింగ్ చేయడం జీవితంలో భాగస్వామ్యం చేసుకోవాలని అడిషనల్ డీసీపీ సందెపోగు మహేందర్ అన్నారు. సిద్దిపేట రన్నర్స్ అసోసియేషన్, పోలీసుశాఖ సంయుక్త అధ్వర్యంలో శనివారం పోలీసు కన్వెన్షన్ సెంటర్ నుంచి మర్పడగ వరకు 5 కే రన్ నిర్వహించారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ అరోగ్యమే మహాభాగ్యమన్నారు. నడక మనిషి జీవితంలో ఎన్నో మార్పులు తీసుకవస్తుందన్నారు. మనం అరోగ్యంగా ఉంటే కుటుంబం అరోగ్యంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో త్రీటౌన్ సీఐ భాను ప్రకాష్, ఎస్ఐ సంపత్, సర్పంచ్ రేణుక శ్రీనివాస్, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## కోర్టు వివాదంలో ఉన్న భూముల్లో నిర్మాణాలు చేయొద్దు

### సంగారెడ్డి ఆర్డీవో నగేష్



అక్రమ కట్టడాల కూల్చివేతల దృశ్యం

**అమీన్‌పూర్, మే13 ప్రభాతవార్త:** కోర్టు వివాదంలో ఉన్న భూముల్లో ఎలాంటి నిర్మాణాలు చేయొద్దని సంగారెడ్డి ఆర్డీవో నగేష్ హెచ్చరించారు. అమీన్‌పూర్ మండలంలోని ఐలాపూర్, ఐలాపూర్ తండా పంచాయతీల పరిధిలో వెలసిన అక్రమ నిర్మాణాలను ఆర్డీవో నగేస్ ఆధ్వర్యంలో శనివారం తెల్లవారు జామును 4 గంటల నుండి అధికారులు పోలసుల బందోబస్తుతో జేసీబీల సహాయాంతో కూల్చివేశారు. అదేవిధంగా బీరంగూడ, కిష్టారెడ్డిపేట ప్రధాన రహదారి ప్రక్కన షెడ్డులను కూడా కూల్చివేశారు. ఈ అక్రమ నిర్మాణాల కూల్చితల్లో డీఎల్పీవో, నలుగు డీఎస్పీలు, 17 మంది తహశీల్దార్లు, 13 మంది డిప్యూటీ తహశీల్దార్లు, 13 మంది రెవెన్యూ ఇన్స్‌పెక్టర్లు, 78 మంది పంచాయితీ కార్యదర్శులు 13 మంది ఎంపీవోలు, 14 మంది సీఐలు, 26 మంది ఎస్ఐలు, 18 జేసీబీలు, 200 మంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం ఆర్డీవో నగేష్ మాట్లాడుతూ కోర్టు వివాదం, ప్రభుత్వ భూముల్లో అక్రమ నిర్మాణాలు చేపట్టడం చట్ట విరుద్ధమన్నారు. చట్టానికి వ్యతిరేకంగా అక్రమ నిర్మాణాలు చేపడితే ఎంతిటి వారిపై అయినా కఠిన చర్యలు తప్పవన్నారు. అక్రమ నిర్మాణాలు చేపడితే కేసులు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు. ప్రజలు భూములు కొనుగోలు చేసేముందు అన్ని సరైనవిగా ఉంటేనే కొనుగోలు చేసి నిర్మాణాలు చేపట్టాలని, చట్టవిరుద్ధంగా ఉన్న భూములను కొనుగోలు చేసి మోసపోవ్దని ఆర్డీవో సూచించారు.

## విగ్రహ ప్రతిష్టాపనలో పాల్గొన్న మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

**పటాన్‌చెరు, మే13 ప్రభాతవార్త:** స్థానిక కార్పోరేటర్ మెట్టుకుమార్ ఆధ్వర్యంలో పటాన్‌చెరు పట్టణంలోని జేపీ కాలనీలో నూతనగా నిర్మించిన శ్రీ రుక్మిణి సత్యభామ సహిత శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయంలో శనివారం నిర్వహించిన విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో రాష్ట్ర పశు సంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్‌తో కలిసి పటాన్‌చెరు ఎమ్మెల్యే ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి, శాసన మండలి మాజీ చైర్మన్ భూపాల్‌రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌కు ఎమ్మెల్యే జీఎంఆర్ ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో నిర్వహించిన విగ్రహ ప్రతిష్టాపన కార్యమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మీ, కల్వకుర్తి ఎమ్మెల్యే జయపాల్ యాదవ్, నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, టీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, పట్టణ పురప్రముఖులు పాల్గొన్నారు.



విగ్రహ ప్రతిష్టాపనలో పాల్గొన్న మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ , ఎమ్మెల్యేలు



గజ్వేల్‌లో సంబరాలు చేసుకుంటున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు



గజ్వేల్‌లో విజయోత్సవ వేడుకల్లో పాల్గొన్న జశ్వంత్‌రెడ్డి



మంబోజిపల్లిలో టపాసులు కాల్చుతున్న నాయకులు, కార్యకర్తలు

# అంబరాన్నంటిన కాంగ్రెస్ సంబరాలు

## కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ గెలుపుపై పార్టీ శ్రేణుల్లో ఆనందం

**మెదక్ మున్సిపాలిటీ, మే13 ప్రభాతవార్త:** మెదక్‌లో కాంగ్రెస్ నేతల సంబరాలు అంబరాన్నంటాయని, శనివారం కర్నాటక ఎన్నికల ఫలితాలు వెలువడడం.. కాంగ్రెస్ అఖండ మెజార్టి సాధించడంతో ఆ పార్టీ నేతలు భారీ ఎత్తున సంబరాలు చేసుకున్నారు. ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నేత మ్యాడం బాలకృష్ణ నియోజకవర్గంలోని కార్యకర్తలు అందరినీ పలిపించి మరీ ర్యాలీ నిర్వహించారు. తన కార్యాలయం వద్ద భారీ స్క్రీన్ ఏర్పాటు చేసి కర్నాటక న్నికల ఫలితాలను కార్యకర్తలతో కలిసి వీక్షించారు. విజయం ఖాయం కావడంతో బస్ డీపో నుండి ప్రారంభమై బైక్ ర్యాలీ చమన్‌లోని హనుమాన్ మందిరం వరకు చేరుకుంది. అక్కడ ప్రత్యేక పూజలు చేసి రాందాస్ చౌరస్తా వద్ద గల శివాజీ విగ్రహానికి పూలదండలు వేశారు. బాణసంచాలు కాలుస్తూ డ్యాన్స్‌లు చేశారు. కార్యకర్తలు అక్కడ గుమిగూడిన ప్రజలకు మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో మెదక్, రామాయంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హఫీజ్ మొల్సాబ్, రమేష్‌రెడ్డి, సీనియర్ నేత ఆవుల గోపాల్‌రెడ్డి, నార్సింగి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోవర్ధన్, కాంగ్రెస్ కౌన్సిలర్ దాయర లింగం, అవారి శేఖర్, సర్దన సర్పంచి సుభాష్, వైస్ ఎంపీపీ సత్యనారాయణగౌడ్, ఎంపీటీసీలు శివకుమార్, ప్రసాద్‌గౌడ్, కాంగ్రెస్ నాయకులు అహ్మద్ అక్బర్, నాగిరెడ్డి, లాలూ, శ్రీకాంత్‌రెడ్డి, నాగేందర్, సల్మాన్, నవీన్‌చౌదని. జాకీర్ తదితరులు పాల్గొన్నారు.

### కర్ణాటక రాష్ట్ర ఫలితాలే తెలంగాణాలో పునరావృతం అవుతాయి

**గజ్వేల్, మే 13 (ప్రభాతవార్త):** కర్ణాటక రాష్ట్రంలో కాంగ్రెస్‌కు వచ్చిన ఫలితాలే తెలంగాణ రాష్ట్రంలో కూడా పునరావృతం అవుతాయని పిసిసి రాష్ట్ర కార్యదర్శి నాయిని యాదగిరి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మొనగారి రాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములుగౌడ్‌లు పేర్కొన్నారు. శనివారం కర్ణాటక రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించిన సందర్భంగా గజ్వేల్ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు టపాకాయలు కాల్చి స్వీట్లు పంచుకొని సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కర్ణాటక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించినందుకు హర్షం వ్యక్తం చేస్తున్నట్లు పేర్కొన్నారు. మోడి, అమిత్‌షాల గ్రాఫ్ తగ్గిందని, వారి మాయమాటలు నమ్మే స్థితిలో దేశ ప్రజలు లేరన్నారు. మతాల మధ్య చిచ్చు రేపి అధికారంలోకి రావడానికి విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారని, అధికారాన్ని డబ్బును దుర్వినియోగం చేసినా అక్కడి ప్రజలు బిజెపి పార్టీకి బుద్ధి చెప్పారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సిఎం కెసిఆర్ ఇచ్చిన హామీలు ఇప్పటికీ నెరవేర్చలేదని, మున్సిపాలిటీలో 5వేల డబుల్ బెడ్‌రూం ఇళ్ళు కట్టిస్తామని చెప్పి మోసం చేశారన్నారు. రానున్న రోజుల్లో రాష్ట్రంలో సైతం కాంగ్రెస్ జెండా ఎగురుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ ఉపాధ్యక్షుడు డాక్టర్ వహీద్‌ఖాన్, మండల మహిళా అధ్యక్షురాలు హేమారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు మల్లారెడ్డి, జూపల్లి లక్ష్మణ్, శివారెడ్డి, వెంకట్‌గౌడ్, జిల్లా మల్లేశం, మహంకాళి చంద్రం, కాంగ్రెస్ ఎస్సీ సెల్ నాయకులు కృపానందం, శివులు, అక్కారం యాదగిరి, క్యాసారం బాబా, మల్లారెడ్డి, పట్టణ యూత్ అధ్యక్షుడు నేత నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

### మెదక్ మున్సిపాలిటీలో..

**మెదక్ మున్సిపాలిటీ, మే13 ప్రభాతవార్త:** మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పటాకులు కాల్చి, స్వీట్స్ పంచుకొని కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు జరుపుకున్నాయి. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పవనాలు వీచే అవకాశం ఉందని వారు అన్నారు. మోడీ ఇన్ని రోజులు ప్రజలకు అబద్ధాలు చెబుతూ మతాల మధ్య, కలాల మధ్య చిచ్చు పెడుతూ పబ్బం గడిపారన్నారు.

నేడు వాలన్నింటినీ ప్రజలు ప్రక్కన బెట్టి కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారని తెలిపారు. ఇకనైనా కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ప్రజా సమస్యలపై దృష్టి పెట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో పీసీసీ నాయకులు మామిళ్ల ఆంజనే యులు, పట్టణ అధ్యక్షులు గూడూరి ఆంజనేయలుగౌడ్, కౌన్సిలర్ రాజలింగం, మంగ మోహన్, లాలూబాయ్, శ్రీనివాస్, అమ్మద్, చందుగౌడ్, సూఫీ, మహేందర్‌రెడ్డి, అమీర్, ఆదిల్, మహేష్, దేవి ప్రసాద్, సంజీవ్, గణేష్, సూర్య, ప్రభాకర్, దాస్, ముజాంబిల్ తదితరులు పాల్గొన్నారు.

### మోడి పతనం ప్రారంభమైంది
### మాదాడి జశ్వంత్‌రెడ్డి

**గజ్వేల్, మే 13 (ప్రభాతవార్త):** దేశ ప్రధాని నరేంద్రమోడిపై ప్రజల విశ్వాసం తగ్గిపోయిందని కాంగ్రెస్ పార్టీ డెలిగేట్ సభ్యుడు మాదాడి జశ్వంత్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించిన సందర్భంగా గజ్వేల్ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి అక్కడి నుండి ఇందిరాపార్కు చౌరస్తా వద్దకు ర్యాలీగా వచ్చి ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ న్యాయం ఎన్నటికీ ఓడిపోదని, దీనికి ప్రత్యేక తీర్పు కర్ణాటక ఓటర్లు తేల్చి చెప్పారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కూడా వచ్చే ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో ప్రజలు కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం ఇందిరాపార్కు చౌరస్తా వద్ద టపాకాయలు కాల్చి స్వీట్లు తినిపించుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల మైనార్టీ అధ్యక్షుడు ఎండి. అజ్గర్, సీనియర్ నాయకులు కొండపాక విజయ్‌కుమార్, కొన్యాల బాలకృష్ణారెడ్డి, బూర్గుపల్లి కృష్ణారెడ్డి, నర్సంపల్లి నాగరాజు, కొప్పు రవి, ఎన్ఎస్‌యుఐ సిద్దిపేట జిల్లా కార్యదర్శి వడ్లకొండ రవీందర్, సుదర్శన్, శ్రావణ్, గిరిపల్లి రాజు, అక్కారం ప్రశాంత్, అంజద్, కోనాపూర్ యాదగిరి, ప్రకాష్, సమీర్, కరుణాకర్, రాజశేఖర్ పాల్గొన్నారు.

### దేశంలో మార్పు మొదలైంది

**మెదక్ అర్బన్, మే 13, ప్రభాతవార్త:** కర్ణాటక రాష్ట్ర ఎన్నికల ఫలితాలతో దేశంలో మార్పు మొదలైందని మెదక్ జిల్లా కాంగ్రెస్ వికలాంగుల విభాగం అధ్యక్షులు విజయ్ కుమార్, మెదక్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు ఏర్పుల బాబు అన్నారు. శనివారం మెదక్ మండలం మంబోజీపల్లి చౌరాస్తాలో టపాసులు కాల్చుతూ విజయోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఫలితాలు కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలోని బీఆర్ఎస్ పార్టీకి చెప్పపెట్టాన్నారు. కర్ణాటక ప్రజలు తీసుకున్న నిర్ణయం సరైందని, రానున్న రోజుల్లో జరిగే ప్రతి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పూర్తి మెజారిటీ సాధిస్తుందన్నారు. త్వరలో జరిగే తెలంగాణ రాష్ట్రంలో సైతం కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అదిల్‌పాషా, కార్యకర్తలు స్వామి, మ్యాకల బాలయ్య, ఎం.డి.సలీం, కిష్టయ్య, మల్లయ్య, నాగరాజు, అశోక్, పోచగౌడ్, నాగాగౌడ్, యం.డి.ఖాదర్ పాల్గొన్నారు.



టెలీ కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న మంత్రి హరీష్‌రావు

# ధాన్యం కొనుగోలులో అధికారులు నిర్లక్ష్యం చేయొద్దు

## అధికారులు, ప్రజాప్రతినిధులకు మంత్రి హరీష్‌రావు సూచన

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అధికారులు అలసత్వం వహించరాదని రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అధికార వర్గాలకు సూచించారు. శనివారం అయన అమెరికా నుంచి యాసంగి ధాన్యం కొనుగోలు, ముందస్తు తుఫాన్ దృష్ట్యా రైతులకు అండగా నిలిచేలా ఎప్పటికప్పుడు ధాన్యం కొనుగోలు సజావుగా జరిగే అంశంపై జిల్లా అధికార యంత్రాంగం, ప్రజాప్రతినిధులతో కలిసి టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ యాసంగిలో అకాల వర్షాల మూలంగా రైతులకు తీరని నష్టం వాటిల్లిందని అవేదన వ్యక్తం చేశారు. నష్టాలలో ఉన్న రైతులకు ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో మనమంతా అండగా నిలుద్దామన్నారు. జిల్లా వ్యాప్తంగా 415 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించినట్లు తెలిపారు. ఇప్పటీ వరకు 7304 మంది రైతుల నుంచి 32508 మెట్రిక్ టన్నుల ధాన్యం రూ.67 కోట్లతో కొనుగోలు చేసినట్లు తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యం ట్యాబ్ ఎంట్రీ చేయడంలో జాప్యం జరుగుతుందని వెంటవెంటనే ట్యాబ్ ఎంట్రీ చేయాలని అదేశించారు. ట్రక్ షీట్ జనరేట్ చేయడంలో మిల్లర్లు సహకరించాలన్నారు. కొనుగోళ్ల పూర్తి అయ్యే వరకు మిల్లర్లు రైతులకు సహకారం అందించాలన్నారు. గన్నీ బ్యాగులు, ప్యాడీ క్లీనర్లు, టార్పలిన్ కవర్లు ధాన్యం కేంద్రాల్లో అందుబాటులో ఉంచాలన్నారు. ధాన్యం కొనుగోలులో రైతులకు ఇబ్బందులు రాకుండా ఎఈఓలు, ప్రజాప్రతినిధులు, తహశీల్దార్లు నిత్యం ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్దకు వెళ్లి పర్యవేక్షణ చేయాలన్నారు. ధాన్యం కొనుగోలులో ఎలాంటి జాప్యం లేకుండా కొనుగోలు చేసి ధాన్యాన్ని ఎప్పటికప్పుడు ఎగుమతి చేయాలన్నారు. ఇటీవల కురిసిన అకా వర్షాలకు పంటలు నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.10 వేల అర్థిక సహాయం ప్రభుత్వం అందిస్తుందన్నారు. వారం రోజుల్లో మరో తుఫాన్ ఉంటుందన్న నేపథ్యంలో ధాన్యం కొనుగోలు పై మిల్లర్లు, అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ రైతులకు అండగా నిలువాలన్నారు. టెలీ కాన్ఫరెన్స్‌లో ఎంపి ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు ఒడితల సతీష్‌కుమార్, ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ రోజాశర్మ, ఎఫ్‌డీసీ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి, ఎమ్మెల్సీలు, జిల్లా కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్, జిల్లా అదనపు కలెక్టర్ ముజామిల్‌ఖాన్, ఎంపిపిలు, జడ్పీటీసీలు, ఎఎంసి చైర్మన్లు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, పిఏసిఎస్ చైర్మన్లు, రెవెన్యూ, ఐకెపి సిబ్బంది, రైతుబంధు సమితి నాయకులు మొత్తం 2300 మంది పాల్గొన్నారు.



ఆత్మీయ సమ్మేళనంలో పార్టీ శ్రేణులకు అభివాదం చేస్తున్న ఎంపి, ఎమ్మెల్యే, నాయకుల దృశ్యం

# బిఆర్ఎస్‌కు పార్టీ కార్యకర్తలు శ్రీరామ రక్ష

### కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటాం
### ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే, ఎంపి

**జహీరాబాద్(కోహీర్), మే 13, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ పార్టీకి పార్టీ కార్యకర్తలు శ్రీరామ రక్ష అని, కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని జహీరాబాద్ ఎమ్మెల్యే కొనింటి మాణిక్ రావు, ఎంపి బిబి పాటిల్‌లు అన్నారు. శనివారం నియోజకవర్గంలోని మండల కేంద్రమైన కోహీర్ పట్టణం ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి ఎమ్మెల్యే, ఎంపి, డిసిఎంఎస్ చైర్మన్, సిడిసి చైర్మన్, ఆత్మకమిటి చైర్మన్‌లు హాజరైనారు. కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్, సిడిసి చైర్మన్ ఉమాకాంత్ పాటిల్, ఆత్మకమిటి చైర్మన్ పెంటారెడ్డి, కోహీర్ మండల బిఆ ర్ఎస్ అధ్యక్షులు నర్సింలు యాదవ్, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ సభ్యులు బంటు రామకృష్ణ, ఇప్పేపల్లి సొసైటీ చైర్మన్ మచ్చేందర్, పట్టణ అధ్యక్షులు వహీద్ సర్పంచ్ ఫోరం అధ్యక్షులు రవి కిరణ్, ఎంపిటిసి సభ్యులు సంపత్, హాన్నన్ జావేద్, సర్పంచ్‌లు ఎస్‌కే జావేద్, మాజీ జడ్పీటిసి సభ్యులు శాంతమ్మ, మాజీ జడ్పీ కో-ఆప్షన్ సభ్యులు ఎంఏ కలీం, నాయకులు సుభాష్‌రెడ్డి, గోవర్ద న్‌రెడ్డి, మ్యాతరి ఆనంద్, మిథున్‌రాజ్, ఇజ్రాయిల్ బాబి, అస్లం, వజీద్‌ర రమేష్, జలీల్, సందీప్, వినోద్, జాబి, అజర్, అన్సర్, గణేష్‌రెడ్డి, శంకర్, సలీం, ఫైసల్ పాల్గొన్నారు.

## కర్ణాటక ఫలితాలు తెలంగాణలో పునరావృతం అవుతాయి

### కౌడిపల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యెల్లుగారి శ్రీనివాస్‌రెడ్డి

**కొల్చారం, మే13 ప్రభాతవార్త:** బీజేపీ పాలనపై ప్రజల్లో విసుగొచ్చిందని, రాబోయే రోజుల్లో కర్ణాటక ఫలితాలు తెలంగాణలో పునరావృతం అవుతాయని కౌడిపల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యెల్లుగారి శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు నాగుల గారి మల్లేశంగౌడ్, ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి మారెల్లి అనిల్‌లు అన్నారు. శనివారం కర్ణాటక రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించడంతో కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో నయా జోష్ వచ్చింది. మండల కేంద్రమైన కొల్చారం గ్రామంలోని మెదక్-హైదరాబాద్ ప్రధాన రహదారిపై బస్టాండ్ ఆవరణలో మండల పార్టీ అధ్యక్షులు నాగులగారి మల్లేషం గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ విజయోత్సవ సంబరాలు అంబరాన్ని అంటాయి. టపాకాయలు కాల్చి, స్వీట్లు పంచుకొని కాంగ్రెస్ శ్రేణులు సంబరాల్లో మునిగి తేలారు. కాంగ్రెస్ పార్టీ జయహో నినాదాలతో బస్టాండ్ ప్రాంతం హోరెత్తిపోయింది. ఈ సందర్భంగా మల్లేశంగౌడ్, శ్రీనివాస్‌రెడ్డిలు మాట్లాడుతూ వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో దేశంలోని అన్ని రాష్ట్రాల్లో కర్ణాటక ఫలితాలు పునరావృతం అవుతాయన్నారు. బీజేపీ పాలనలో విశ్వాసం, నమ్మకం పోయిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు మహేశ్వర్‌రెడ్డి అక్రమ్, మారెల్లి అనిల్, ఎల్లేషం, గోవర్ధన్, పుల్లబోయిన మల్లేశం, సమీర్, ఖలీమ్, ఆయుబ్, ఇబ్రహీం, శేఖర్, రాములు తదితరులు పాల్గొన్నారు.



సంబరాలు చేసుకుంటున్న కాంగ్రెస్ నాయకులు



మాట్లాడుతున్న శశికాంత్

## వీరు రక్షక భటులేనా? : ఏబీవీపీ జిల్లా కన్వీనర్ శశికాంత్

**మెదక్ మున్సిపాలిటీ, మే13 ప్రభాతవార్త:** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ మెదక్ శాఖ ఆధ్వర్యంలో శనివారం విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ శశికాంత్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి ఝాన్సీ మీద చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ విద్యార్థులకు అండదండగా నిలుస్తున్న ఏబీవీపీ నాయకుల మీద ఈ రాష్ట్ర ప్రభుత్వం పోలీసులను అడ్డం పెట్టుకని దాడులు చేయిస్తుందని, దీనిని ఏబీవీపీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ప్రివెంటీవ్ అరెస్ట్ పేరుతో రాష్ట్ర కార్యదర్శిని అరెస్టు చేసి ఉమాంనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో బంధించి కానిస్టేబుల్ సరిత, తులసి, సీఐ నారాయణరెడ్డి కనుసైగల్లో రాష్ట్ర కార్యదర్శి ఝాన్సీ మీద దాడి చేయించారన్నారు. గురునానక్ శ్రీనిధి ఇంజనీరింగ్ కళాశాలలో గుర్తింపు లేకున్నా యూనివర్సిటీల పేరుతో సుమారుగా 6 వేల మంది విద్యార్థుల జీవితాలతో చెలాగటమాడితే ఏబీవీపీ విద్యార్థులకు అండగా నిలుస్తూ హైయర్ ఎడ్యుకేషన్ ఆఫీస్ ముందు నిరసన కార్యక్రమం చేపడితే ముందస్తుగా ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి ఝాన్సీని అరెస్టు చేసి సీసీ కెమెరాలు లేని రూమ్‌లో బంధించి కానిస్టేబుళ్లచే దాడులు చేయించడం వల్ల తీవ్ర అస్వస్థతకు గురి కావడం జరిగిందన్నారు. ఈ రోజు ఈ రాష్ట్ర ప్రభుత్వం ఒకటి గుర్తు పెట్టుకోవాలని, గతంలో ఏబీవీపీ కార్యకర్తల మీద దాడులు చేయిస్తే ప్రభుత్వాలనే కుప్పకూల్చిన చరిత్ర ఏబీవీపీది కాబట్టి దాడి చేసి కానిస్టేబుళ్లను సస్పెండ్ చేయాలని ఏబీవీపీ డిమాండ్ చేస్తుందని, లేని పక్షాన ఏబీవీపీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా పోలీస్ కార్యాలయాల ముట్టడి చేస్తామని హెచ్చరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు ఉదయ్, నితిన్, అనిల్, సుధాకర్, మదుసూదన్ తదితరులు పాలొనగన్నారు.

## నాకు ప్రాణహాని ఉంది

### -రక్షించాలని పోలీసులకు ఫిర్యాదు

**గజ్వేల్, మే 13 (ప్రభాతవార్త):** గజ్వేల్ మండలం బెజుగామ గ్రామంలో బాబు అనే వ్యక్తి ఇంటి ముందు రాత్రి సమయంలో ఎర్ర సిరతో గుర్తుతెలియని వ్యక్తులు శుక్రవారం రాత్రి రెండు మూడు రోజుల్లో నిన్ను చంపుతామని పెద్ద పెద్ద అక్షరాలతో రాశారు. దీంతో భయాందోళకు గురైన బాబు శనివారం గజ్వేల్ పోలీసులను ఆశ్రయించి తనకు ప్రాణహాని ఉందని తనను కాపాడాలని ఫిర్యాదు చేశాడు. దీంతో సంఘటనా స్థలానికి చేరుకున్న గజ్వేల్ పోలీసులు ఎవరు రాశారు అనే దానిపై దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిపారు. అనంతరం బాబు మీడియాతో మాట్లాడుతూ శనివారం ఉదయం తాను లేచి ఇంటి ముందుకు రావడంతో తన ఇంటి ముందు ఉన్న గోడపై గుర్తుతెలియని వ్యక్తులు నన్ను రెండుమూడు రోజుల్లో చంపుతామని ఎర్రని సిరతో రాశారని దీంతో తాను గజ్వేల్ పోలీసులను ఆశ్రయించినట్లు పేర్కొన్నారు. గతంలో తాను తన ఇంటి పక్కన ఉన్న ప్లాట్‌ను కొనుగోలు చేయడం జరిగిందని, ఆ ప్లాటు విషయంలో మరో వ్యక్తితో తరచూ గొడవ జరిగి పోలీస్‌స్టేషన్‌కు కూడా వెళ్ళడం జరిగిందని, వారిపై అనుమానం ఉన్నట్లు తెలిపారు.

## కీసరగుట్ట అభివృద్ధికి కృషి చేయాలి



కీసరగుట్ట నూతన ట్రస్టుబోర్డు సభ్యులు మంత్రి మల్లారెడ్డిని కలిసిన దృశ్యం

**కీసర,మే13,ప్రభాతవార్త:**
తెలంగాణాలోనే కీసరగుట్ట శ్రీ భవానీ రామలింగేశ్వరస్వామి ఆలయాన్ని అభివృద్ధి చేయడానికి కృషి చేయాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు.శనివారం కీసరగుట్ట ఆలయ నూతన ట్రస్టుబోర్డు సభ్యులను 13 మంది ఎన్నికయ్యారు.నూతనంగా ఎన్నికైన ట్రస్టుబోర్డు సభ్యులను మంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు.నూతనంగా ట్రస్టుబోర్డు సభ్యులు వంగేటి బుచ్చిరెడ్డి,కందాడి వెంకట్‌రాంరెడ్డి,మచ్చాని జంగయ్య యాదవ్,రాగుల రమేష్,గుర్రం లక్ష్మారెడ్డి,కందాడి ముత్యంరెడ్డి, శీలం శ్రీనివాస్,రాగి రాఘవేందర్‌రెడ్డి,మామిండ్ల వెంకటేష్, ఎం పాల సుధాకర్‌రెడ్డి,జావాలి మణికంఠ,మామిండ్ల నాగరాజు, వర్షతలు ఎక్స్ ఆఫీసన బోర్డు మెంబర్‌గా బలరాంశర్మలు ఎన్నికయ్యారు.

## తుర్క ఎన్కెపల్లిలో వైభవంగా సామూహిక యజ్ఞాలు



పూడూరు మండలం తుర్క ఎన్కెపల్లి హనుమాన్ మందిరం ఆవరణలో జరిగిన సామూహిక యజ్ఞంలో పాల్గొన్న సర్పంచ్ జ్యోతి రాజేందర్‌రెడ్డి దంపతులు,తదితరులు

**పూడూరు, మే 13, ప్రభాతవార్త :**
పూడూరు మండల పరిధిలోని తుర్క ఎన్కెపల్లి గ్రామ హనుమాన్ మందిరం ఆవరణలో శనివారం సామూహిక యజ్ఞ కార్యక్రమాలు వైభవంగా జరిగాయి.గ్రామంలో బొడ్రాయి పున: ప్రతిష్ఠ కార్యక్రమాల్లో భాగంగా రెండవరోజు యజ్ఞాలు వేద పండితుల మంత్రోత్సరణల మధ్య ఘనంగా నిర్వహించారు.సర్పంచ్ జ్యోతి రాజేందర్‌రెడ్డి పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.భక్తులు భారీ ఎత్తున హాజరై మ్రొక్కులు తీర్చుకున్నారు.ఈ సందర్భంగా హాజరైన భక్తులకు ఆలయ కమిటీ అద్వర్యంలో అన్న దాన కార్యక్రమాలు నిర్వహించగా,ఆలయ పూజారులు తీర్థ ప్రసాదాలు అందజేశారు.రాత్రి సమయంలో వివిధ గ్రామాల భజన మండలీలు పాల్గొని రాకంచెర్ల శ్రీ వెంకటదాసులవారి సంకీర్తనలు ఆలాపించారు.దీంతో గ్రామం అంతా రామ నామ స్మరణతో మార్మోగింది.ఈ కార్యక్రమంలో మండల రైతు సమన్వయ సమితీ కన్వీనర్ రాజేందర్‌రెడ్డి, నాయకులు, రమేష్,శివ,మల్లేషం,ప్రవీణ్,రాములు,నర్సింలు,హన్మయ్య,అంజయ్య,తదితరులు పాల్గొన్నారు.అదే విధంగా మండలం పరిధిలోని ఎన్కెపల్లి గ్రామంలో రెండవరోజు సామూహిక యజ్ఞాలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ వనజా వేణుగోపాల్,మండల కాంగ్రెస్‌పార్టీ అద్యక్షుడు,ఎంపిటిసి సురేందర్ ముదిరాజ్,వివిధ పార్టీల నాయకులు వేణుగోపాల్, నరేం దర్,గంగాధర్‌గౌడ్,సీతారాములు,చిన్న భీమయ్య, నర్సింలు,సుభాని,పలు గ్రామాల భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## అలియాబాద్‌లో ధాన్యం కొనుగోలు షురూ

### -సందర్శించిన సర్పంచ్ గుర్క కుమార్ యాదవ్



అలియాబాద్ వరిధాన్యం కొనుగోలు కేంద్రంను ఆ గ్రామ సర్పంచు గుర్క కుమార్‌యాదవ్‌తో పాటు ఉపసర్పంచు, సొసైటీ డైరక్టర్లు పాల్గొని సందర్శించి పరిశీలించిన దృశ్యం

**శామీర్‌పేట, మే 13, ప్రభాతవార్త**
అలియాబాద్ గ్రామంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అలియాబాద్ గ్రామ సర్పంచు గుర్క కుమార్‌యాదవ్ సందర్శించి పరిశీలించారు. శామీర్‌పేట మండలంలోని అలియాబాద్ గ్రామంలోని హాస్టల్ వద్ద ఇటీవల ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి రైతుల నుంచి కొనుగోలు చేస్తున్న వరి ధాన్యంను ఆయనతో పాటు ఉపసర్పంచు, సొసైటీ డైరక్టర్లు సందర్శించి పరిశీలించటం జరిగింది. రైతులు వరిదాన్యం కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సర్పంచు గుర్క కుమార్‌యాదవ్ సూచించారు. రైతులకు అందుబాటులో శామీర్‌పేట సొసైటీ వారు వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసినందున రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచు ప్రభాకర్‌రెడ్డి, సంఘం డైరక్టర్లు నరేందర్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, సొసైటీ సిబ్బంది పలువురు రైతులు పాల్గొన్నారు.

## కర్ణాటకలో కాంగ్రెస్ విజయంపై సంబురాలు

**కొడంగల్,మే 13ప్రభాతవార్త :**
కర్నాటక రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రేస్ పార్టీ విజయం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తు కొడంగల్‌లో కాంగ్రేస్ శ్రేణులు సంబురాలు చేసుకున్నారు.శనివారం కర్నాటక అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెల్లడికావడంతో పాటు కాంగ్రేస్ పార్టీ అఖండ విజయం సాధించడంతో స్దానిక అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రేస్ పార్టీ నాయకులు బాణసంచా కాలుస్తు ఒకరికొకరు స్వీట్లు తినిపించుకుంటు సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్బంగా టీపీసీసీ సభ్యులు ఎండీ.యుసుఫ్,మండల పార్టీ అద్యక్షులు నందారం ప్రశాంత్,యువజన కాంగ్రేస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కృష్ణంరాజు,కొడంగల్ నయ్యూం,అనంద్‌రెడ్డి, సంజీవ్‌రెడ్డి,బాల్‌రెడ్డి,సోమశేఖర్,ఆసీఫ్‌ఖాన్,మున్సిపల్ కౌన్సిలర్ శంకర్‌నాయక్,ఎస్టీ సెల్ అద్యక్షులు తార్యానాయక్, దాము, రాము తదితరులు మాట్లాడుతు కర్నాటక ప్రజలు కాంగ్రేస్ పార్టీకి పట్టం కట్టడం హర్షణీయమన్నారు.అధికార బీజేపీ నాయకులు ఎన్ని ప్రలోభాలకు గురిచేసిన ఆ పార్టీని అక్కడి ప్రజలు తిరస్కరించారని గుర్తు చేశారు.తెలంగాణాలో కొనసాగుతున్న నియంత పాలనకు చరమగీతం పాడేందుకు ప్రజలు సిద్దంగా ఉన్నారని పేర్కొన్నారు.కర్నాటక ఎన్నికల ఫలితాల్లో రానున్న రోజుల్లో తెలంగాణాలోను టీపీసీసీ అద్యక్షులు రేవంత్‌రెడ్డి నేతృత్వంలో కాంగ్రేస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.అనంతరం కాంగ్రేస్ నాయకులు బ్యాండు మేళాలతో పట్టణంలో ఊరేగింపు నిర్వహించారు.



కొడంగల్ అంబేద్కర్ చౌరస్తాలో మాట్లాడుతున్న కాంగ్రేస్ నాయకులు

# తగ్గిన వర్షం...ముమ్మరంగా వరి కోతలు

**ధారూర్ మే13,ప్రభాతవార్త :**
వర్షాలు తగ్గడంతో మండలంలోని పలు గ్రామాల్లో వరికోతలు ముమ్మరంగా సాగుతున్నాయి.కొన్ని రోజులుగా వాతావరణంలో వస్తున్న మార్పులతో రైతులు ఆందోళనకు గురవుతున్నారు.వర్షం రాకముందే రైతులు వరికోత యంత్రాల వెంట పరుగులు తీస్తున్నారు.ధారుర్ మండల వ్యాప్తంగా ఈ ఏడాది యాసంగి సీజన్‌లో 4646 ఎకరాల్లో వరి పంటను సాగు చేశారు.దీంతో వరికోత యంత్రాలకు డిమాండ్ పెరిగింది.వరికోత యంత్రానికి గంటకు రూ.2వేల ఉండగా,ప్రస్తుతం గంటకు రూ.2300 పైగా పెంచడం జరిగింది.దీంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు.పెరిగిన ధరలతో తమకు ఏమి మిగిలే పరిస్థితి లేదని రైతులు వాపోతున్నారు.అయితే ఈ యాసంగిలోను ఆశించిన స్థాయిలో దిగుబడి రావడం లేదని రైతులు భాదపడుతున్నారు.దిగుబడి వస్తే యాసంగిలో చేసిన అప్పులు తీరుతాయని అనుకున్న రైతన్న కలలు కలగానే మిగిలిపోయాయి.ఇప్పటికైనా వర్షాలు తగ్గితే ఈ పంట అయిన చేతి కొచ్చే అవకాశం ఉందని రైతులు చెబుతున్నారు.ప్రకృతి వైపరీత్యాల మధ్య కౌలు రైతుల పరిస్థితి రోజురోజుకు ప్రశ్నార్థకంగా మారుతుంది అంటున్నారు.వ్యవసాయం చేసేందుకు రానున్న రోజుల్లో రైతులు ముందుకు వచ్చే పరిస్థితి లేదని రైతులు వాపోతున్నారు.

**వాతావరణంలో మార్పులు నిజమే**

గడిచిన వారం రోజులుగా ఉదయం పూట ఎండ.మధ్యాహ్నం నుంచి మబ్బులు పట్టడంతో చేతికొచ్చిన వరిపంట నేలపాలయ్యే ప్రమాదం ఉందని రైతుల్లో ఆందోళన



నాగారంలో వరి పంటను కోస్తున్న మిషన్

నెలకొన్న మాట వాస్తవమే వాతావరణంలో మార్పుల కారణంగా ఎప్పుడు వర్షం వస్తుందోననే భయంతో రైతుల్లో ఆందోళన ఉంది.ఇప్పటికే మండలంలో ముందస్తుగా నాట్లు వేసిన వరి పొలాల్లో కోతలు ప్రారంభం అయ్యాయని వ్యవసాయ అధికారి ఏవో జ్యోతి తెలిపారు.వరి పంట కోతకు వచ్చాకే యంత్రాలతో కోయాలని వారు సూచించారు.

# కాంగ్రెస్ విజయం పట్ల సంబరాలు

### -తెలంగాణలో రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే
### -శామీర్‌పేట ఉమ్మడి మండల కాంగ్రెస్ నాయకుల ధీమా



.మూడుచింతలపల్లి మండల కేంద్రంలో కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక మెజార్టీ స్థానాలు కాంగ్రెస్ పార్టీ సాధించటం పట్ల టపాకాయలు పేల్చి సంబరాలు జరుపుకున్న కాంగ్రెస్ శ్రేణుల దృశ్యం



శామీర్‌పేట మండల కేంద్రంలో కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు టపాకాయలు కాల్చి హర్షం వ్యక్తం చేసిన దృశ్యం

**శామీర్‌పేట, మే 13, ప్రభాతవార్త**
కర్ణాటక రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక మెజార్టీ స్థానాలు దక్కించుకోవటం పట్ల మూడుచింతలపల్లి మండల కాంగ్రెస్ నాయకులు టపాకాయలు కాల్చి స్వీట్స్ తిని సంబరాలు జరుపుకున్నారు. శనివారం మూడుచింతలపల్లి మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు బి.నర్సింలుయాదవ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగ ఎంసిపల్లి మండల వైస్‌ఎంపిపి ఎం.శ్రీనివాస్‌రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు బి.నర్సింలుయాదవ్‌లు మాట్లాడుతూ కర్ణాటక ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారని, ఇక రానున్న ఎన్నికల్లో తెలంగాణలోనూ కాంగ్రెస్ పార్టీ అధికారం ఇవ్వనున్నారని, ప్రజలు కాంగ్రెస్ వైపున చూస్తున్నారని అన్నారు. బిజెపి, బిఆర్ఎస్ పార్టీలకు ప్రజలు గుణపాఠం చెప్పటం ఖాయమని వారు స్పష్టం చేశారు. రానున్న ఎన్నికల్లో కేంద్రంలోనూ, తెలంగాణ రాష్ట్రంలోనూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రానుందని వారు అన్నారు.

ఈ కార్యక్రమంలో వైస్‌ఎంపిపి శ్రీనివాస్‌రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు బి.నర్సింలుయాదవ్, మండల కాంగ్రెస్ నాయకులు డి.వెంకటేశ, బి.జగన్నాదం, పి.బాల్‌నర్సింహ్మా, బి.వెంకటేశ, వీరేశంగుప్త, రాజేంద్ర, నర్సింలు, భస్వారెడ్డి, యాదగిరి, జె.నర్సింలు, వేణుగోపాల్, భూపాల్‌రెడ్డి, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అదే విధంగ శామీర్‌పేట మండల కేంద్రంలో శామీర్‌పేట మండల కాంగ్రెస్ అధ్యక్షులు వై.శంకర్‌గౌడ్, తూంకుంట మున్సిపాల్టీ కాంగ్రెస్ అధ్యక్షులు బి.జైపాల్‌రెడ్డిల ఆధ్వర్యంలో పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొని కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలు గెలుపొందటం పట్ల హర్షం వ్యక్తం చేసి టపాసులు కాల్చి, స్వీట్స్ తిని సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంసిపల్లి వైస్‌ఎంపిపి ఎం.శ్రీనివాస్‌రెడ్డి, శామీర్‌పేట మండల పరిషత్ కోఆప్షన్‌సభ్యులు ఎండి ముజీబ్, జిల్లా నాయకులు ఎం.మహేందర్‌యాదవ్, శామీర్‌పేట మండల కాంగ్రెస్ నాయకులు,తూంకుంట మున్సిపాల్టీ కాంగ్రెస్ నాయకులు తుంకి బిక్షపతి, ఊరడి వెంకటేశ, వై.నాగేశ్వర్‌గౌడ్, ఎ.భాస్కర్‌గౌడ్, వై.బిక్షపతి, అంజనేయులు, యాదగిరిగౌడ్,శ్రీనివాస్‌యాదవ్, భరత్, రమేశ్, రాజు, పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బిజెపికో హఠావో..దేశకి బచావో

### -సీపీఐ ఆధ్వర్యంలో ఇంటింటికి పోరుయాత్ర

**కొడంగల్,మే 13ప్రభాతవార్త**
బిజేపీకో హటావో..దేశకి బచావో కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక ఫాసిస్ట్ విధానాలపై సీపీఐ పార్టీ కేంద్ర కమిటి పిలుపులో భాగంగా సీపీఐ ఇంటింటికి అను ప్రజా పోరుయాత్రను చేపట్టినట్లు సీపీఐ పార్టీ సీనియర్ నాయకులు ఇందనూర్ బషీర్ అన్నారు.శనివారం స్దానిక లాల్‌దర్బార్‌లో పార్టీ జెంఢాను అవిష్కరించిన అనంతరం అక్కడినుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు సీపీఐ జెంఢాలతో బైక్ ర్యాలీ నిర్వహించారు.అనంతరం కొడంగల్,బొంరాస్‌పేట్ మండలాల్లో పోరుయాత్ర కొనసాగింది.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతు ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వంలో బిజేపీ ప్రభుత్వం విధానాల వల్ల దేశంలో వివిధ రంగాల్లో జరుగుతున్న అన్యాయాలను దేశ సమైక్యత సమగ్రతకు వాటిల్లే ప్రమాదాలను ప్రజలకు వివరించారు.అంబేద్కర్ రచించిన రాజ్యాంగంలో మనువాద రాజ్యాంగాన్ని అమలు పరిచేందుకు తీవ్ర ప్రయత్నాలు జరుగుతున్నవని పేర్కొన్నారు.మతాలు,కులాలు భాష పేరుతో విద్వేషాలు రెచ్చగొట్టిలా కుట్రలకు తెరలేపిందని విమర్శించారు.రాజ్యాంగం పొందుపరిచిన సోషలిజం పదానికి తూట్లు పొడిచి అసమానతలకు బీజం వేస్తున్నారని మండిపడ్డారు.అదాని లాంటి అవినీతి కార్పోరేట్ సంస్దలకు అండగా ఉంటూ సంవత్సరానికి 2లక్షల కోట్లు పన్ను తగ్గించారని ఆరోపించారు. రూ.10లక్షల కోట రుణాన్ని మాఫీ చేసి పేద రైతులకు ఇచ్చే సబ్సీడిలను ఎత్తివేయా లని బీజేపీ ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని ఆరోపించారు.ఈ నేపథ్యంలో



మాట్లాడుతున్న సీపీఐ జిల్లా నాయకులు ఇందనూర్ బషీర్

కేంద్రంలోని ప్రజా వ్యతిరేక ఫాసిస్ట్ తరహ పాలన చేస్తున్న బీజేపీని మోడీ పాలనకు 2024 ఎన్నికల్లో చరమగీతం పాడాలని పిలుపునిచ్చారు.అందుల భాగంగానే బీజేపీకో హటా వో..దేశకి బచావో నినాదంతో ఇంటంటికి సీపీఐ పార్టీ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు.కార్యక్రమంలో కొడంగల్ నియోజకవర్గ కార్యదర్శి ఎండీ.మహమ్మద్, కొడంగల్,దౌల్తాబాద్ మండలాల కార్యదర్శులు సిరుసన్ శ్యాంసుందర్,మూతుల రాజు,నీటూర్ సర్పంచ్ సున్నపు వెంకటప్ప,ఎండీ.ముస్తఫా,గౌరారం లక్ష్మణ్, చౌడా పూర్ శ్రీనివాసులు,మల్లప్ప,రఫీ

## చేసిన అభివృద్ధిని ప్రజలకు చెప్పుకుందాం

### -జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు,ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి
### -15న ఫాక్స్‌కాన్ భూమి పూజకు భారీగా తరలిరావాలి

**ఇబ్రహీంపట్నం, మే 13, ప్రభాతవార్త:** గత ప్రభుత్వాల కంటే మేరుగ్గ పల్లెలు,పట్టణాల్లో చేసిన అభివృద్ధిని నేరుగా ప్రజలకు వివరించాలని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు,ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.శనివారం మండలం పరిధిలోని శేరిగూడలో సికె కాన్వెన్షన్‌లో జరిగిన నియోజకవర్గ సమన్వయ కమిటి సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారూ...కొంగరకాలాన్‌లో రూ.3600కోట్ల వ్యాయంతో ప్రపంచ ప్రఖ్యాత ఫాక్స్‌కాన్ కంపనీ ఏర్పాటవుతండటం,నియోజకవర్గ అభివృద్ధిలో కీలకమైన ఘట్టమని పేర్కొన్నారు.ఏడాదిలో ఉత్పత్తి ప్రారంభించనున్న ఈ సంస్థలో సుమారు 20వేల మంది స్థానిక యువతకు ఉపాది అవకాశాలు దక్కుతున్నాయని హర్షం వ్యక్తం చేశారు.జిల్లా కలెక్టర్ కార్యాలయం నిర్మించడతో ఇప్పటికే ఈ ప్రాంతం బంగారు కొండలా మారిందని అన్నారు.ముఖ్యమంత్రి కెసిఆర్ చెప్పిన మాటమేరకు ఇబ్రహీంపట్నం నియోజకవర్గం బంగారు తునకగా దినదిన అభివృద్ధి చెందుతుందన్నారు.ఈ నెల 15న ఉదయం 10:00గంటలకు ఫాక్స్‌కాన్ కంపనీకి మంత్రి కెటిఆర్,సబితారెడ్డిలు భూమి పూజ నిర్వాహించనున్నారని చెప్పారు.ఈ కార్యక్రమానికి నియోజకవర్గ వ్యాప్తంగా పార్టీ శ్రేణులు,అభిమానులు,నియోజకవర్గ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.అభివృద్ధిని చూసి ఓర్వలేక ప్రతిపక్షాలు చేస్తున్న కుట్రలను పట్టించుకోవాల్సిన అవసరంలేదని,నిజాయితీగా పని చేసేవారికి ప్రజలు ఎప్పుడు అండగా ఉంటారని అన్నారు.కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు క్యామ మల్లేష్,మంచిరెడ్డి ప్రశాంత్ రెడ్డి,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ సత్తు వెంకటరమణారెడ్డి,రైతు బంధు జిల్లా అధ్యక్షులు వంగేటి లక్ష్మారెడ్డి,డిసిసిబి వైస్ చైర్మెన్ కొత్తకుర్మ సత్తయ్య,మూర్కెట్ కమిటీ చైర్మెన్ చంద్రయ్య,ఎంపిపి కృపేష్,జెడ్పిటిసి జంగమ్మ,మున్సిపల్ వైస్ చైర్మెన్ అకుల యాదగిరి,పార్టీ మండల అధ్యక్షులు చీరాల రమేష్,కొత్త కిషన్ గౌడ్,రమేష్ గౌడ్,అల్వాల వెంకట్ రెడ్డి తదితరులున్నారు.



సమన్వయ కమిటి సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు,ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి

## కర్ణాటకలో ప్రజాస్వామ్యానిదే విజయం

### -టీపీసీసీ సభ్యుడు ఆయిళ్ళ శ్రీనివాస్‌గౌడ్



ఆమనగల్లులో మాట్లాడుతున్న టీపీసీసీ సభ్యుడు ఆయిళ్ళ శ్రీనివాస్‌గౌడ్

**ఆమనగల్లు, మే13, ప్రభాతవార్త:**
మతతత్వ, విద్వేషపూరిత రాజకీయాలు చేస్తూ ప్రజలను రెచ్చగొడుతున్న బీజేపీ పార్టీకి కర్ణాటక ఓటర్లు చెంపపెట్టులాంటి ఫలితాన్ని ఇచ్చి తగిన బుద్ది చెప్పారని టీపీసీసీ సభ్యుడు, ఆమనగల్లు ఉమ్మడి మండల పిఏసిఎస్ మాజీ చైర్మన్ ఆయిళ్ళ శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడేందుకు కర్ణాటక ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారని, కాంగ్రెస్ గెలుపు రానున్న దేశ రాజకీయాలలో పెను మార్పుకు శ్రీకారం చుట్టబోతుందని ఆయన జోస్యం చెప్పారు. కర్ణాటక రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ స్పష్టమైన మెజార్టీతో విజయం సాధించడం పట్ల ఆయిళ్ళ సంతోషం వ్యక్తం చేశారు. ఈసంధర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడారు. దేశంలో బీజేపీ ప్రభుత్వాలు అవలంభిస్తున్న మతతత్వ రాజకీయాలను కర్ణాటక ప్రజలు తిప్పికొట్టారన్నారు. కర్ణాటకలో మొదలైన కాంగ్రెస్ విజయయాత్ర రానున్న రోజులలో అన్ని రాష్ట్రాలకు చేరుతుందన్నారు. ప్రజాసమస్యలపై పోరాడేది కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని ప్రజలు విశ్వసిస్తున్నారని ఆయిళ్ళ పేర్కొన్నారు. రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడోయాత్ర కాంగ్రెస్‌పార్టీ గెలుపుకు దోహదపడిందన్నారు. తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీకి ప్రత్యామ్నయం కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని, కర్ణాటక విజయ స్పూర్తితో తెలంగాణలో కూడా కాంగ్రెస్ గెలుస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఇష్టంతో చదువితే మంచి ఫలితాలు

### -మంత్రి సబితారెడ్డి



విద్యార్థిని అభినందిస్తున్న మంత్రి సబితారెడ్డి

**కందుకూరు, మే 13, ప్రభాతవార్త:**
ఇష్టంతో చదివితే మంచి పలితాలు సాధించవచ్చని మద్ది సతీష్ నిరూపించాడని ఇది సాటి విద్యార్థులకు స్పూర్తిదాయకం కావాలని రాష్ట్ర విద్యాశాఖ మాత్యులు పి సబితాఇంద్రారెడ్డి పేర్కోన్నారు. కందుకూరు మండలం అకులమైలారం గ్రామానికి చెందిన నిరుపేద విద్యార్థి మద్ది సత్యనారాయణ కుమారుడు అకులమైలారం గ్రామంలో 10 వ తరగతి వరకు చదివి ఇంటర్ ఇబ్రాహింపట్నం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సిఇసి చదివారు. ఇటీవలర ప్రకటించిన పలితాలలో సిఇసిలో 923 సాదించి కళాశాలలో ప్రథమస్తానాన్ని దక్కించుకున్నాడు. ఈ సందర్బంగా స్తానిక సర్పంచ్ గొరిగె కళమ్మరాజు అ విద్యార్థిని ప్రత్యేకంగా అభినందించారు. శనివారం స్తానిక నాయకులతో కలిసి మంత్రి సబితారెడ్డిని కలిశారు. ఈ సందర్బంగా మంత్రి సబిరెడ్డి సతీష్‌ను అభినందించి ఇదే స్పూర్తితో ఉన్నత చదువులు చదివి మంచి సానంలో ఉండాలని కన్నవారి కళలను నెరవేర్చాలని అశీర్వదించారు. ఈ సందర్బంగా మద్ది సతీష్ చంద్ర మాట్లాడుతు ప్రతి విద్యార్థి చదువుకోవడానికి ప్రత్యేక సమయాన్ని కేటాయించాలని దానికి అనుగునంగా చదవాలన్నారు. న్యాయశాస్త్రం చదవాలని అలోచన ఉన్నట్లు దానికి అనుగునంగా లాచదువుతానని తెలిపారు. ఈ సందర్బంగా తనకు మద్దతుగా నిలిచి అశీర్వదించిన వారినమ్మకాన్ని నిలబెట్టుకుంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం మార్కెట్ కమిటి చేర్మెన్ యస్ సురేందర్‌రెడ్డి, పిఎసిఎస్ చేర్మెన్ డి చంద్రశేఖర్, గొరిగె రాజు గ్రామస్తులు పాల్గొన్నారు.

## తెలంగాణలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే

### -మాజీ ఎంపిపి రాచర్ల వెంకటేశ్వర్లు

**యాచారం, మే 13 ప్రభాతవార్త**
తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీపై ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని మాజీ ఎంపిపి రాచర్ల వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ బడుగు బలహీనవర్గాల అభ్యున్నతి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో నియంతలా సీఎం కెసిఆర్ వ్యవహరిస్తున్నారని ప్రజలు, ప్రజాప్రతినిధులు తీవ్ర వ్యతిరేకతలో ఉన్నారని ఆరోపించారు. అధికార పార్టీ సర్పంచ్‌లు కూడా నిధులు లేక బిల్లులు అందక తీవ్ర అసంతృప్తితో ఉన్న విషయం అందరికీ తెలిసిందే అన్నారు. కెసిఆర్ రోజులు దగ్గర పడ్డాయని, కర్ణాటకలో వచ్చిన ఫలితాలే తెలంగాణ రాష్ట్రంలో వస్తాయని జోస్యం చెప్పారు. సంక్షేమ పథకాలలో అత్యధికంగా ప్రజలను మోసం చేసేటివి, అందులోనూ ముఖ్యంగా సంపన్నులకు కొమ్ము కాసేవిగా ఉన్నట్లు దుయ్యబట్టారు. ప్రజలు అన్ని గమనిసున్నారని తగిన గుణపాఠం చెప్పే రోజులు దగ్గర్లో ఉన్నాయన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని కోరారు.

## యాదవులకు రేవంత్‌రెడ్డి భేషరతుగా క్షమాపణలు చెప్పాలి

### -యాదవ సంఘం తాలూకా నాయకుల డిమాండ్



విలేకరులతో మాట్లాడుతున్న యాదవ సంఘం నాయకులు

**కొడంగల్,మే 13ప్రభాతవార్త**
యాదవులను కించపరిచేలా మాట్లాడిన టీపీసీసీ అద్యక్షులు వెంటనే భేషరుతుగా క్షమాపణలు చెప్పాలని యాదవ సంఘం తాలూకా నాయకులు మున్సిపల్ కౌన్సిలర్ మధుసుదన్‌యాదవ్,దౌల్తాబాద్ ఎంపీపీ పటేల్ విజయ్‌కుమార్ యాదవ్ తదితరులు డిమాండ్ చేశారు.శనివారం వారు స్దానిక ఐబిలో విలేకరులతో మాట్లాడుతూ... రాష్ట్ర మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ పార్టీలకతీతంగా విమర్శలు చేస్తే టీపీసీసీ అద్యక్షులు పెండపిసికే వాళ్ళు వాళ్ల అంటూ యాదవులను కించపిచేలా వాఖ్యలు చేయడం సరికాదన్నారు.యాదవులు మాట ఇస్తే తప్పనివారని,అలాంటి యాదవుల పట్ల అనుచిత వాఖ్యలు చేసిన రేవంత్‌రెడ్డి తన మాటలను వెనుక్కు తీసుకొని క్షమాపణలు చెప్పాలని లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలో రేవంత్‌రెడ్డిని అడ్డుకుంటామని హెచ్చరించారు.సమావేశంలో యాదవ సంఘం నాయకులు రామకృష్ణ యాదవ్, హస్నాబాద్ క్రిష్ణయాదవ్,కొండగోపాల్‌యాదవ్, బండిగోపాల్‌యాదవ్ పాల్గొన్నారు.

## మంత్రి సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరిన సాయికుమార్



సింగాయిపల్లి గ్రామానికి చెందిన సాయికుమార్ మంత్రి మల్లారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరిన సాయికుమార్, పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ కె.రాజేశ్వర్‌రావు, పాల్గొన్న నాయకులు

**శామీర్‌పేట, మే 13, ప్రభాతవార్త**
రాష్ట్ర మంత్రి మల్లారెడ్డి సమక్షంలో సింగాయిపల్లి గ్రామానికి చెందిన సాయికుమార్ బిఆర్ఎస్ పార్టీలో చేరారు. శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీలోని సింగాయిపల్లిలో మున్సిపల్ చైర్మన్ కారంగుల రాజేశ్వర్‌రావు ఆధ్వర్యంలో మంత్రి మల్లారెడ్డి నాయకులు పరుఇంది సాయికుమార్ బిఆర్ఎస్‌లో చేరారు. స్థానిక కౌన్సిలర్ కె.సురేశ్, తూంకుంట మున్సిపాల్టీ పార్టీ అధ్యక్షులు ఎన్.శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతిలో టాపర్‌గా నిలిచిన ఆకాష్‌కు సన్మానం

**శంకర్‌పల్లి, మే 13. ప్రభాతవార్త :**
2022-23 విద్యాసంవత్సరం 10వ తరగతి ఫలితాల్లో శంకర్‌పల్లి జిల్లా పరిషత్ ఉన్నత బాలుర పాఠశాల విద్యార్థి యు.ఆకాష్ మండలంలో టాప్‌లో నిలిచి 9.3 జీపీఏ సాదించారు. ఈసందర్భంగా విద్యాధికారి అక్బర్, ప్రధానోపాధ్యాయులు పి.లక్ష్మయ్య విద్యార్థి ఆకాష్‌ను అభినందించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... పిల్లలు ఇష్టపడి చదివితే మంచి ఫలితాలు సాధిస్తారన్నారు.మండలంలోని 11 జడ్పీహెచ్ఎస్ పాఠశాలలు ఉండగా అందులో శంకర్‌పల్లి జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థి మండలంలో టాప్‌లో నిలవడం అభినందనీయమన్నారు. ఈసందర్భంగా విద్యార్థి తల్లిదండ్రులు మంజులపాండును శాలువాలతో సన్మానించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు కృష్ణయ్య, కవ్వగూడెం శ్రీను, మునీర్‌పాషా, నారాయణ, సుల్తానా పాల్గొన్నారు.




విద్యార్థిని సన్మానిస్తున్న విద్యాధికారి



పేదల పెళ్లికి ఆర్థిక సహాయం అందచేస్తున్న బాధ్యుల దృశ్యం

## పేదల పెళ్లికి రాజు ఆర్థిక సహాయం

**సదాశివపేట, మే 13, ప్రభాతవార్త:** సంగారెడ్డి నియోజకవర్గంలోని కంది మండలంలోని చేర్యాల గ్రామానికి చెందిన అతినిరుపేద తలారి ఈశ్వరయ్య కుమార్తె వివాహానికి బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, పిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ పులిమామిడి రాజు తన వంతుగా 21వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. పిఎంఆర్ ఫౌండేషన్ కంది మండల కన్వీనర్ పేదల పెళ్లి విషయాన్ని రాజు దృష్టికి తేగా వెంటనే స్పందించిన రాజు 21వేల రూపాయలను ఈశ్వరయ్య కుటుంబానికి అందించాలని నగదును పిఎంఆర్ యువసేన బాధ్యులకు అప్పగించగా శనివారం పిఎంఆర్ యువసేన బాధ్యులు ఈశ్వరయ్య కుటుంబానికి అందించారు.

## సిఎంఆర్ఫ్ చెక్కు అందచేసిన ఎమ్మెల్యే



సిఎంఆర్ఆఫ్ చెక్కును అందచేస్తున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

**కంగ్టి, మే 13, ప్రభాతవార్త:** అనారోగ్యానికి గురైన వ్యక్తి మెరుగైన చికిత్స అందుకునేందుకు నారాయణఖేడ్ శాసన సభ్యులు మహారెడ్డి భూపాల్‌రెడ్డి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును పంపిణీ చేశారు. మండలంలోని తడ్కల్ గ్రామానికి చెందిన డి రాములు అనారోగ్యానికి గురైన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం ద్వార 14వేల రూపాయలు మంజూరు చేయించి బాధిత కుటుంబానికి శనివారం అందచేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మనోహర్, జడ్పీటిసి సభ్యులు ఆంజనేయులు, ఎంపిటిసి సభ్యులు శ్రీకాంత్, మాజీ సర్పంచ్ పండరినాథ్‌రావు, గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షులు హన్మంతురెడ్డి, కో-ఆప్షన్ సభ్యులు హేమద్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిష్టాపనకు రాజుకు గౌడ సంఘం ఆహ్వానం



రాజుకు ఆహ్వాన పత్రికను అందచేస్తున్న గౌడ సంఘం నాయకులు

**సదాశివపేట, మే 13, ప్రభాతవార్త:** మండలంలోని మద్దికుంట గ్రామంలో నిర్వహించే ఎల్లమ్మ గుడి ఆవరణలో ధ్వజస్థంభం ఏర్పాటు పూజా కార్యక్రమాలకు హాజరు కావాలని గ్రామ గౌడ సంఘం నాయకులు శనివారం బిఆర్ఎస్ రాష్ట్ర నేత, పిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ పులిమామిడి రాజును ఆహ్వాన పత్రిక అందచేసి సాదరంగా ఆహ్వానించారు. ప్రతిష్టాపన పూజా కార్యక్రమాలకు హాజవుతానని గౌడ సంఘం నాయకులు హామి చేయడంతో పాటు ప్రతిష్టాపన కార్యక్రమానికై 11వేల రూపాయలను రాజు అందచేశారు.

## 48వ రోజుకు చేరిన రెవెన్యూ డివిజన్ దీక్షలు

### మద్దతు పలికిన మాజీ మంత్రి షబ్బీర్‌అలీ



రిలే నిరాహార దీక్ష చేస్తున్న ముస్లిం మైనార్టీ నాయకులకు మద్దతుగా కూర్చున్న మాజీ మంత్రి షబ్బీర్ అలీ

**రామాయంపేట మున్సిపాలిటీ, మే 13, ప్రభాతవార్త ః** రామాయంపేటను రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ జేఏసీ ఆధ్వర్యంలో చేస్తున్న రిలే నిరాహార దీక్షలు శనివారం నాటికి 48వ రోజుకు చేరుకున్నాయి. శనివారం నాడు స్థానిక ముస్లిం మైనార్టీ నాయకులు జేఏసీ దీక్షలకు మద్దతుగా దీక్షలో కూర్చున్నారు. ఈ దీక్షలకు ఉమ్మడి రాష్ట్ర మాజీ మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నేత షబ్బీర్‌అలీ మద్దతు పలికి ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కే ముఖ్యమంత్రిని ఇచ్చిన ఘనత రామాయంపేటదని అన్నారు. అలాంటి ప్రజల అభీష్టం మేరకు రామాయంపేటను డివిజన్‌గా ప్రకటించి ఈ ప్రాంతానికి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రామాయంపేట ప్రజలు గతంలో కూడా 184 రోజులపాటు రెవెన్యూ డివిజన్ ఏర్పాటు కోరుతూ దీక్షలు చేశారని, కాని అప్పుడు జిల్లా మంత్రి జేఏసీ నాయకులకు మాయ మాటలు చెప్పి నమ్మించి మోసం చేశారన్నారు. తమ కాంగ్రెస్ పార్టీ పక్షాన రెవెన్యూ డివిజన్ ఉద్యమానికి పూర్తి మద్దతుగా నిలబడి ఉంటామన్నారు. రానున్న ఎన్నికలలో కాంగ్రెస్ రాష్ట్రంలో అధికారం చేపడుతుందన్నారు. ఇప్పుడు ఈ ప్రభుత్వం రామాయంపేటను రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయకుంటే తమ ప్రభుత్వంలో ఖచ్చితంగా రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకు తనవంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి, ఓబీసీ నేత పల్లె రాంచందర్‌గౌడ్, పట్టణ అధ్యక్షుడు చింతల యాదగిరి, 1వ వార్డు కౌన్సిలర్ బొర్ర అనిల్‌కుమార్‌తో పాటు పట్టణానికి చెందిన ముస్లిం మైనార్టి నాయకులు, జేఏసీ నాయకులు పాల్గొన్నారు.

## ప్రజల గుండెల్లో సోమన్నగారి లక్ష్మక్క చిరస్థాయిగా ఉంటారు

### -కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మల్లేశంగౌడ్

**కొల్చారం, మే13 ప్రభాతవార్త:** నర్సాపూర్ నియోజకవర్గ ప్రజల గుండెల్లో టీపీసీసీ మాజీ కార్యదర్శి కీర్తిశేషులు సోమన్నగారి లక్ష్మక్క చిరస్థాయిగా ఉంటారని కౌడిపల్లి డివిజన్ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యెల్లుగారి శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మల్లేశంగౌడ్, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మెదక్ జిల్లా కార్యదర్శి మారెల్లి అనిల్, పైతర సర్పంచి వెల్మకన్నె సంతోష ఎల్లేశంలు అన్నారు. శనివారం కొల్చారం బస్టాండ్ ఆవరణలో మాజీ టీపీసీసీ కార్యదర్శి కీర్తిశేషులు సోమన్నగారి లక్ష్మీ వర్ధంతిని మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంటీ టీపీసీసీ డెలిగేట్ సోమన్నగారి రవీందర్‌రెడ్డి, మారెల్లి అనిల్, మల్లేశంగౌడ్, ఎల్లేశం, శ్రీనివాస్‌రెడ్డిలు మాట్లాడుతూ నర్సాపూర్ నియోజకవర్గ ప్రజలకు సోమన్నగారి లక్ష్మీ చేసిన సేవలు మరువలేనివని అన్నారు. ఆమె నిత్యం ప్రజల్లో ఉంటూ వారి కష్టసుఖాల్లో పాల్గొనేవారని గుర్తు చేశారు. నర్సాపూర్ నియోజకవర్గ ప్రజల్లో లక్ష్మక్క చిరస్థాయిగా ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో అక్రమ్, గంగసాని మహేశ్వర్‌రెడ్డి, గోవర్ధన్, సమీర్, ఖలీమ్, ఆయుబ్, ఇబ్రహీం, శేఖర్, రాములు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



గంగ్వార్ చౌరస్తాలో సంబరాలు చేసుకుంటున్న దృశ్యం



ఎద్దుమైలారం ఓడిఎఫ్‌లో మిఠాయిలు పంచుతున్న కాంగ్రెస్ నేతల దృశ్యం



ఝరాసంగంలో కాంగ్రెస్ నాయకులు సంబరాలు చేసుకుంటున్న దృశ్యం



మోర్గిలో సంబరాలు చేసుకుంటున్న కాంగ్రెస్ నాయకులు

# కర్ణాటక విజయంతో కాంగ్రెస్ సంబరాలు

**న్యాల్‌కల్, మే 13, ప్రభాతవార్త:** మండలానికి సరిహద్దులో గల కర్ణాటక రాష్ట్రంలో జరిగిన శాసన సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తిరుగులేని మెజార్టీ సాధించడం పట్ల మండల కాంగ్రెస్ నాయకులు శనివారం సంబరాలు చేసుకున్నారు. మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గుండంగారి తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని గంగ్వార్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి టపాసులు కాల్చుతూ నృత్యాలు చేస్తూ ఒకిరికి ఒకరు మిఠాయిలు తినిపించుకంటూ సంబరాలు చేసుకున్నారు. తెలంగాణ రాష్ట్రంలో రానున్న శాసన సభ ఎన్నికల్లో సైతం కర్నాటక ఫలితాలు పునరావృతం కావడం తధ్యమని తిరుపతిరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయకులు బలరాంరెడ్డి, వెంకట్‌రెడ్డి, రాములు, విఠల్, మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### ఎద్దుమైలారం ఓడిఎఫ్‌లో ..

**కంది, మే 13, ప్రభాతవార్త:** కర్నాటక రాష్ట్రంలో శాసన సభ ఎన్నికల్లో శనివారం విడుదలైన ఫలితాల్లో కాంగ్రెస్ పార్టీకి స్పష్టమైన మెజార్టీ రావడం పట్ల మండలంలోని ఎద్దుమైలారం ఓడిఎఫ్‌లో కాంగ్రెస్ నాయకులు సంబరాలు చేసుకున్నారు.అటుగా వాహనాలపై వెళుతున్న వారిని ఆపి మరీ మిఠాయిలు తినిపించి తమ సంతోషాలను పంచుకున్నారు. తెలంగాణలో రానున్న శాసన సభ ఎన్నికల్లో కర్నాటక ఫలితాలే తెలంగాణలో వస్తాయని ధీమా వ్యక్తం చేశారు. సర్పంచ్ కాసాల మల్లారెడ్డి, నాయకులు నగేష్, నరేందర్‌రెడ్డి, మల్లికార్జున్‌రెడ్డి, అశోక్‌రెడ్డి ఉన్నారు.

### ఝరాసంగంలో..

**ఝరాసంగం, మే 13, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన ఝరాసంగంలో శనివారం కాంగ్రెస్ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. కర్ణాటక రాష్ట్ర శాసన సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మెజార్టీ స్థానాలు దక్కించుకోవడంతో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు స్వీట్లు పంచుకుని సంబరాలు చేసుకున్నారు. గ్రామ మాజీ సర్పంచ్, నాయకులు పెంట య్య, సంగన్న, రవి స్వామి, సుధాకర్‌రెడ్డి, మున్న పాల్గొన్నారు.

### నాగల్‌గిద్ద మండలంలోని...

**నాగల్‌గిద్ద, మే 13, ప్రభాతవార్త:** మండలంలోని ఆయా గ్రామాల్లో శనివారం కాంగ్రెస్ నాయకులు సంబరాలు చేసుకున్నారు. మండలంలోని మోర్గి, కారాముంగి, ముక్తాపూర్, గౌడ్గం జనవాడ తదితర గ్రామాల్లో కర్ణాటక శాసన సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షత సాధించడంతో మోర్గిలో నాయకులు సంతోషాలతో సంబరాలు జరుపుకున్నారు. టపాసులు పేల్చుతూ మిఠాయిలు తినిపించుకుంటూ సంతోషంతో సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాణిక్యరావు, సర్పంచ్‌లు అశోక్, అనిత, గుండేరావు, అనిల్ పాటిల్ తదితరులు పాల్గొన్నారు.

### గుమ్మడిదలలో..

**గుమ్మడిదల, మే 13, ప్రభాతవార్త:** కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో బీఆర్ఎస్‌కు త్వరలో చరమగీతం పాడేందుకు రోజులు దగ్గర పడ్డాయని దానికి నిదర్శనం కర్ణాటకలో గెలిచిన కాంగ్రెస్ పార్టీ అని శనివారం గుమ్మడిదల మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పుట్ట నరసింహారావు ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో కేంద్రంలో, రాష్ట్రాలలో బ్రహ్మండంగా భారీ మెజార్టీతో కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం నయా జోష్ కర్ణాటక ఎన్నికలతో ఉపొందుకోవడం జరిగిందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న ఆగడాలను ఇంకా సాగవాని నూకలు చెలెకాలం మరికొద్ది రోజుల్లో ముందుందన్నారు. న్యాయానికి అన్యాయానికి, ధర్మానికి అధర్మానికి జరిగిన కర్ణాటక కురుక్షేత్రం యుద్దంలో కర్ణాటక ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ 136 స్థానాలు గెలుచుకున్న సందర్భంగా గుమ్మడిదల మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీ ర్యాలీ నిర్వహించి పటాకులు కాల్చుతూ, మిఠాయిలు తినిపించుకుంటూ సంబరాలు చేసుకున్నారు.టిపిసిసి కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్‌రెడ్డి, మాజీ అధ్యక్షులు వీరారెడ్డి, ఎంపిటిసి నాగేంద్రగౌడ్, గోవర్ధన్‌గౌడ్, ప్రతాప్‌రెడ్డి, జయశంకర్‌గౌడ్, మహిపాల్‌రెడ్డి, కిరణ్‌రెడ్డి, బాలరాజ్, మల్లేశం, సాయి, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### చౌటకూరులో ..

**చౌటకూరు, మే 13, ప్రభాతవార్త:** కర్నాటక రాష్ట్రంలో ఈ నెల 10వ తారీఖున జరిగిన శాసన సభ ఎన్నికల్లో కర్ణాటక ఓటర్లు కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణ మెజార్టీ అందించడం పట్ల మండల కాంగ్రెస్ నాయకులు శనివారం మండలంలో సంబరాలు చేసుకున్నారు. మండల కేంద్రమైన చౌటకూరులో కార్యకర్తలు నిర్వహించిన విజయోత్సవ ర్యాలీని ఉమ్మడి రాష్ట్ర డిప్యూటీ సిఎం దామోదర్ రాజనర్సింహ ప్రారంబించి వారితో కలిసి సంబరాలు చేసుకున్నారు. గ్రామంలోని అంబేద్కర్ విగ్రహం నుంచి గ్రామంలోని పురవీధుల గుండా టపాసులు కాల్చుతూ, నృత్యాలు చేస్తూ విజయోత్సవ ర్యాలీని నిర్వహించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నత్తి దశరథ్, నాయకులు రామాగౌడ్, శ్రీనివాస్ ముదిరాజ్, మహమ్మద్ కైసర్ వర్కల, రమేష్, రామచందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### పుల్కల్‌లో..

**పుల్కల్, మే 13, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన పుల్కల్‌లో శనివారం కాంగ్రెస్ నాయకులు కర్ణాటక రాష్ట్ర శాసన సభ ఎన్నికల ఫలితాలపై సంబరాలు చేసుకున్నారు. కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీకి స్పష్టమైన మెజార్టీని కన్నడీగులు కట్టబెట్టడంతో కాంగ్రెస్ నాయకుల ఆనందానికి అవదులు లేకుండా పోయాయి. మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు డప్పు చప్పుళ్ల మధ్య టపాసులు కాలుస్తూ, మిఠాయిలు తినిపించుకుంటూ సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఉదయ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దుర్గారెడ్డి, నాయకులు లక్ష్మారెడ్డి, అంజయ్య, రామచందర్‌రెడ్డి, దుర్గయ్య, కమల్‌రెడ్డి, బోయిని శ్రీనివాస్, ఎన్ఎస్‌యుఐ అధ్యక్షులు ఇమ్రాన్, సాజిద్, నాగేష్, ప్రశాంత్ మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

జహీరాబాద్, మే 13, ప్రభాతవార్త: కర్ణాటక రాష్ట్రంలో శాసన సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మెజార్టీ సాధించడం పట్ల నియోజకవర్గ కేంద్రమైన జహీరాబాద్ పట్టణంలో కాంగ్రెస్ నాయకులు శనివారం సంబరాలు చేసుకున్నారు. పట్టణంలో డప్పు చప్పుళ్ల మధ్య నాయకులు నృత్యాలు చేస్తూ విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని జాతీయ రహదారి పక్కలో గల అతిథి గృహం నుంచి బ్యాండ్ చప్పుళ్ల మధ్య టపాసులు కాలుస్తూ, మిఠాయిలు తినిపించుకుంటూ విజయోత్సవాలు ఆనందోత్సవాలతో జరుపుకున్నారు. జాతీయ రహదారిపై గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఎంపిపి అధ్యక్షులు గిరిధర్‌రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కండెం నర్సింలు, మండల అధ్యక్షులు పి నరసింహారెడ్డి, నాయకులు కొత్తపల్లి భాస్కర్‌రెడ్డి, శుక్లవర్ధన్‌రెడ్డి, సొసైటీ చైర్మన్ మల్లికార్జున్‌రెడ్డి, ఝరాసంగం జడ్పీటిసి సభ్యులు వినీల నరేష్, మాజీ వైస్ చైర్మన్ ఎండి ఖాజా, చంద్రశేఖర్‌రెడ్డి, నసురుల్లాఖాన్, న్యాయవాది గోపాల్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఉదయ్‌శంకర్ పాటిల్, నియోజకవర్గ ఇంచార్జి నరేష్‌గౌడ్, నాయకులు హర్షవర్ధన్‌రెడ్డి, నాగిరెడ్డి, మల్లికార్జున్, జాఫర్, శేకర్ తదితరులు పాల్గొన్నారు.

### రామాయంపేటలో..

**రామాయంపేట మున్సిపాలిటీ, మే 13, ప్రభాతవార్త ః** కర్ణాటక అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం పట్ల రామాయంపేట పట్టణంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు. శనివారం నాడు కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు విడుదల అయి కాంగ్రెస్ పార్టీ విజయం సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తున్నందున దేశవ్యాప్తంగా సంబరాలు చేసుకుంటున్నట్లు కాంగ్రెస్ నాయకులు తెలిపారు. బారీఎత్తున బాణాసంచా కాల్చి, మిఠాయిలు పంచుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలలో కూడా ఇలాంటి ఫలితాలే రాబట్టి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు చింతల యాదగిరి, జిల్లా ఓబీసీ నేత పల్లె రాంచందర్‌గౌడ్, కౌన్సిలర్ బొర్ర అనిల్‌కుమార్, పార్టీ నేతలు నాగులు, భూమ కిషన్, రొయ్యల హరిప్రసాద్, విప్లవ్‌కుమార్, సాల్మాన్ రాజు, యూత్ నాయకులు భాను, మర్కు సతీష్ సాగర్, బొట్ల బాబుతో పాటు పెద్ద ఎత్తున కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.

### తెలంగాణలో కూడా కాంగ్రెస్ జెండా ఎగరేస్తాం

### టీపీసీసీ ప్రతినిధి చౌదరి సుప్రభాతరావు

తెలంగాణ రాష్ట్రంలో కూడా రానున్న అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరేయడం ఖాయమని టీపీసీసీ ప్రతినిధి చౌదరి సుప్రభాతరావు అన్నారు. శనివారం నాడు కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల ఫలితాలలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం పట్ల ఆయన హర్షం ప్రకటిస్తున్నట్లు తెలిపారు. ఇదే విధంగా దేశంలో అన్ని రాష్ట్రాలలో కాంగ్రెస్ పార్టీకి పూర్వవైభవం రానుందన్నారు. ముఖ్యంగా రాష్ట్రంలో తెరాస ప్రభుత్వానికి నూకలు చెల్లాయని, రాష్ట్ర ప్రజలు కేసీఆర్ పాలన పట్ల ఎంతో అసంతృప్తితో ఉన్నారని, కాంగ్రెస్ పార్టీని ఆదరించి ఖచ్చితంగా అధికారాన్ని ఇస్తారన్న నమ్మకం తమకు ఉందన్నారు.



గుమ్మడిదలలో సంబరాలు నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు



చౌటకూరులో సంబరాలు చేసుకుంటున్న కాంగ్రెస్ నాయకుల దృశ్యం



పుల్కల్‌లో సంబరాలు చేసుకుంటున్న కాంగ్రెస్ నేతలు



జహీరాబాద్‌లో కర్ణాటక విజయోత్సవ ర్యాలీ నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకుల దృశ్యం



మహార్యాలీ గోడ పత్రికను ఆవిష్కరిస్తున్న లింగాయాత్ బాధ్యుల దృశ్యం

## మహార్యాలీ గోడ పత్రిక ఆవిష్కరణ

**న్యాల్‌కల్, మే 13, ప్రభాతవార్త:** లింగాయత్‌లు ఎదుర్కొంటున్న పలు సమస్యల పరిష్కారం కోసం జూన్ 4వ తారీఖున రాష్ట్ర రాజదాని హైద్రాబాద్‌లోని నాంపల్లిలో గల ఎగ్జిభిషన్ మైదానంలో నిర్వహించే మహార్యాలీని జయప్రదం చేయాలంటూ వీరశైవలింగాయత్ బాధ్యులు శనివారం మండలంలోని పలు గ్రామాల్లో వాల్ పోస్టర్‌లను ఆవిష్కరించారు. మండలంలోని హద్నూర్ గ్రామంతో పాటు రేజింతల్, న్యామతాబాద్, గుంజోటి, రుక్మాపూర్, గంగ్వార్, మిర్జాపూర్(బి), ఖలీల్‌పూర్ తదితర గ్రామాల్లో లింగాయత్ సమాజ్ బాధ్యులు గోడ పత్రికలను ఆవిష్కరించడంతో పాటు గ్రామాల్లోని ప్రధాన కూడళ్లలో గోడపత్రికలను అంటించారు. వీరశైవులను ఓబిసిగా ప్రకటించడం, ఢిల్లీలో నిర్మించిన కొత్త పార్లమెంట్ భవనానికి అనుభవ మండపము అని నామకరణం చేయడం, అందరి వాడు మహాత్మా బసవేశ్వరుడి సూక్తులను భారత దేశంలోని అన్ని రాష్ట్రాల్లో కెజి నుంచి పిజి వరకు పాఠ్య పుస్తకాల్లో ప్రచురించడం, పేద లింగాయత్‌ల ఉన్నతికి ఆర్థిక సహకారంతో లింగాయత్ కార్పోరేషన్ ఏర్పాటు చేయడం లాంటి డిమాండ్‌లతో మహార్యాలీని నిర్వహిస్తున్నట్లు, హైద్రాబాద్‌కు తరలేందుకు రవాణా సౌకర్యం ఏర్పాటు చేస్తున్నట్లు, అందుకు ఆయా గ్రామాల వారు ముందస్తుగా లింగాయత్ సమాజ్‌కు తమ పేర్లను నమోదు చేసుకోవాలని వివరించారు. బాధ్యులు సూచించారు.

## నేటి యువతకు ఆదర్శం ఈ గిరిజన బిడ్డా...

### సమాజ సేవలో ముందు - ఆ సేవలకు గుర్తింపులేన్నో..

### ఇప్పుడు అనాధ యువతికి జీవితాన్ని ఇస్తూ...

**చిన్నశంకరంపేట,మే13, ప్రభాతవార్త:** తాను ఒక సమాజ సేవకుడు.... సమాజ సేవలో ముందుంటున్నాడు ఆ యువకుడు... సామాజిక సేవ చేసి యువతకు ఆదర్శంగా నిలుస్తున్నాడు. ఎక్కడ ఎవరూ పిలిచిన సహయం అడిగితే అలోచించకుండా వెంటనే ముందుండే వాడు. అతడే చిన్నశంకరంపేట మండలం ఖాజాపూర్ తండాకు చెందిన డా,,శివ. తండ్రి బాల్ సింగ్ తన చిన్నప్పుడే మరణించగా తల్లి పూలా బాయి, కుమారుడిని అన్నితానై వ్యవసాయ పనులు చేసుకుంటూ చదివిస్తూ, పెంచింది. ఒకటవ తరగతి నుండి పిజి వరకు ప్రభుత్వ కళాశాలలోనే పూర్తి చేశాడు. తాను సమాజానికి సేవ చేయాలనే చిన్నప్పటి నుండే కలలు కనే వాడు. పెళ్లి వద్దనుకొని సమాజ సేవకే నిమగ్నమయ్యాడు. ఈ క్రమంలో సానీక్ష ఫౌండేషన్ స్వచ్ఛంధ సంస్థను స్థాపించి పేదలకు సేవ చేయడం ప్రారంభించాడు. చిన్నప్పుడే తల్లితండ్రులు జీవన్ నాయక్, యమునలను కోల్పోయి ఒంటరిదైంది. బంధువుల ఇండ్లలో పెరిగి డిగ్రీ వరకు పూర్తి చేసి తాను కూడ వివాహం వద్దనుకొని సమాజ సేవే ముఖ్యం అని అనేక సేవా కార్యక్రమాలు చేపట్టింది. ఈ క్రమంలో శివ, స్వరూపలు ఒకరికి ఒకరు సేవ చేస్తుండగా పరిచయం అయ్యారు. ఇద్దరికి సమాజం పట్ల ఉన్న గౌరవం, సేవ చేయాలనే సంకల్పం ఉండటంతో అనాధ అయిన స్వరూపాను వివాహం చేసుకోవడానికి శివ ముందుకు వచ్చాడు. వివాహం కూడ తన ఇంటి వద్దనే ఈ నెల 14న ఆదివారం నాడు చేసుకోనున్నట్లు శివ తెలిపాడు. తాము ఇద్దరం ఒకటై సమాజానికి మున్ముందు అనేక సేవ కార్యక్రమాలు చేస్తామని శివ తెలిపాడు. శివ నేటి యువతకు ఆదర్శం..

## విద్యార్థులను ఘనంగా సన్మానించిన జెడ్పీటీసీ

**శివ్వంపేట, మే13 ప్రభాతవార్త:** ఈ విద్యా సంవత్సరంలో జరిగిన పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన శివ్వంపేట మండల కేంద్రానికి చెందిన వరగంటి సంతోష్, పత్రాల దేవేందర్‌గౌడ్‌ల కుమార్తెలు సిరి చందన, శ్రీజగౌడ్‌లను ప్రముఖ సంఘ సేవకులు, శివ్వంపేట జెడ్పీటీసీ సభ్యులు పబ్బా మహేష్‌గుప్త స్థానిక గ్రామ పంచాయితీ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారికి శుభాకాంక్షలు కూడా తెలిపారు. ఇదే ఉత్సాహంతో కూడా రాబోయే విద్యా సంవత్సరాల్లో కూడా మంచి ఫలితాలు సాధించి ఉన్నత స్థానాలకు ఎదగాలని మహేషనగుప్త మాట్లాడుతూ ఆహ్వానించారు.

### 30 వేలతో నీటి సమస్యను పరిష్కరించిన మహేష్‌గుప్త..

మండల పరిధిలోని రెడ్యా గ్రామ పంచాయితీ పరిధిలో నీటి సమస్యల ఉన్నందున తన స్వంత నిధులు 30 వేల రూపాయల విలువ చేసి బోరు మోటార్‌ను అందజేసి శుక్రవారం నీటిని అందించి సమస్యను పరిష్కరించారు. ఏ గ్రామంలో నీటి సమస్య ఉన్నా తాను పూర్తి సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.

### రెండు కుటుంబాలను ఆదుకున్న జెడ్పీటీసీ సభ్యులు మహేష్‌గుప్త..

మండల పరిధిలోని వెంక్య గిరిజన తండాకు చెందిన బానోత్ దాటిరామ్ కుటుంబాన్ని పరామర్శించి 5 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. అదే తండాకు చెందిన సునావత్ దేవత్ కుటుంబాన్ని పరామర్శించి మరో 5 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేసి కుటుంబానికి ధైర్యం కల్పించారు. బాధిత కుటుంబాలకు తాను ఎప్పుడు అందుబాటులో ఉంటూ ఆదుకుంటానని ధైర్యం కల్పించారు.

## లక్ష్మాపూర్‌లో ఘనంగా కుస్తీ పోటీలు

**పెద్దశంకరంపేట, మే13 ప్రభాతవార్త:**

మాణిక్ ప్రభు జాతర ఉత్సవాల్లో భాగంగా పెద్దశకరంపేట మండల పరిధిలోని మక్త లక్ష్మాపూర్‌లో శనివారం నిర్వహించినకుస్తీ పోటీలు అందరినీ ఆకట్టుకున్నాయి. చిన్న వస్తాదుల నుండి మల్ల యోధుల వరకు ఈ కుస్తీ పోటీలో పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. పెద్దశంకరంపేట మండల పరిధిలోని ఆయా గ్రామాలతో పాటు వివిధ మండలాలు ప్రక్క ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో మల్ల యోధులు పోటీల్లో పాలొనగని తమ పావిణ్యాన్ని చాటుకున్నారు. నారాయణఖేడ్, కల్హేర్, సిర్గాపూర్, తడకల్, పిట్లం, తదితర ప్రాంతాల నుండి మల్లయోధులు కుస్తీ పోటీల్లో పాల్గొన్నారు లక్ష్మాపూర్ గ్రామంతో పాటు పరిసర గ్రామాల నుండి అధిక సంఖ్యలో ప్రజలు ఈ కుస్తీ పోటీలను తిలకించడానికి తరలివచ్చారు.కేస్తీ పోటీల్లో గెలుపొందిన వారికి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి కవిత రమేష్, ఆలయ కమిటీ సభ్యులు పల్లె రవి, పల్లె కృష్ణ, శ్రీశైలం, శ్రీనివాస్, గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పెద్దశంకరంపేటలో కాంగ్రెస్ నాయకుల సంబరాలు

**పెద్దశంకరంపేట, మే13 ప్రభాతవార్త:** కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ భారీ మెజార్టీతో గెలుపొందడం పట్ల పెద్దశంకరంపేట మండల కాంగ్రెస్ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. శనివారం ప్రధాన రహదరాఇపై పార్టీ నాయకులు బాణాసంచా కాల్చి ఒకరికి ఒకరు స్వీట్లు తినిపించుకొని సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల కాంగ్రెస్ నాయులు రాయిని మధుసూదన్, జనార్ధన్, రాజేందర్‌గౌడ్, గంగారెడ్డి, కాయత సాయిలు, జైహింద్‌రెడ్డి, జైపాల్, జహంగీర్, మల్లేశంలతో పాటు అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.



సంబరాలు చేసుకుంటున్న కాంగ్రెస్ నాయకులు

## యువకుని అంత్యక్రియలకు ఆర్థిక సాయం

**గుమ్మడిదల, మే 13, ప్రభాతవార్త:**

సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండల కేంద్రంలో గురువారం సాయంత్రం గుమ్మడిదల టోల్‌గేట్ దగ్గర గుమ్మడిదల గ్రామానికి చెందిన ఆశన్నగారి వినోద్‌కుమార్ రోడ్డు ప్రమాదంలో తలకు తీవ్రంగా గాయాలై ఆస్పత్రిలో మరణించారు. ఈ విషయం తెలుసుకున్న గుమ్మడిదల ఎన్ఎంఆర్ యువసేన సభ్యుల ద్వారా తెలుసుకున్న మనస్సున మారాజు, పేదల పెన్నిది, బహుజన వర్గాల ముద్దుబిడ్డ, చిట్కుల్ సర్పంచ్ నీలం మధు ముదిరాజ్ వెంటనే స్పందించి వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ మృతుని అంత్యక్రియల కొరకు తనవంతు సాయంగా గుమ్మడిదల మండల ఎన్ఎంఆర్ యువసేన సభ్యుల ద్వారా ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గుమ్మడిదల మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు, ఎన్ఎంఆర్ యువసేన నాయకులు గ్యారల మల్లేష్, ఎంపిటిసిలు రాజ్యలక్ష్మీ, నంద్యాల సువర్ణరెడ్డి, నల్తూరి యాదగిరి, గుమ్మడిదల గ్రామ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు దేవునిచెరువు నర్సింలు, తుడుం శ్రీనివాస్, మ్యాకల యాదగిరి

## క్రీడలు శారీరక ధృడత్వానికి, మానసిక ఉల్లాసానికి ఎంతో దోహదపడతాయి

**కొల్చారం, మే13 ప్రభాతవార్త:** మెదక్ జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న వేసవి కబడ్డీ శిక్షణ శిబిరముకు శనివారం ఉదయం రంగంపేట క్రీడా మైదానంకు వ్యాయామ ఉపాధ్యాయులు శ్రీధర్‌రెడ్డి ఆహ్వానం మేరకు విచ్చేసిన రంగంపేట గ్రామ సర్పంచి సుజాత రమేష్, కొల్చారం మండల పరిషత్ అధ్యక్షులు మంజుల కాశీనాథ్, రంగంపేట గ్రామ ఎంపీటీసీ గోకని మాధవి రాజాగౌడ్, రంగంపేట ఉన్నత పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ కంచర్ల మల్లమ్మ నాగరాజు, బండపోచాన్‌పల్లి వ్యాయామ ఉపాధ్యాయులు కిరణ్, కరాటే మాస్టర్ మల్లేశంలు హాజరై శిబిరాన్ని సందర్శించి, విద్యార్థులకు బిస్కెట్లు అందజేసి వారి ప్రతిభను చూసి వారిలో ఆత్మ విశ్వాసాన్ని నింపి ఆనందపరిచారు.

### ఆటో డ్రైవర్‌కు రూ.5వేల సహాయం

**గజ్వేల్, మే 13 (ప్రభాతవార్త):** ఆటో నడుపుకుంటూ జీవనం గడుపుతున్న జాలిగామ స్వామి కూతురు అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది. ఈ విషయం తెలుసుకున్న సూరజ్, టిఫిన్ సెంటర్ నానాజీ, ములుగు ఆసిఫ్, శ్రీనివాస్‌రెడ్డి, జహీర్‌లు శనివారం రూ.5వేల ఆర్థిక సహాయం అందజేశారు.

### మెరుగు సృజనను భేటీ అవ్వండి

అమెజాన్ ఇంటర్నేషనల్ మేషన్ లెర్నింగ్ విభాగంలో తల్లి ప్రిన్సిపల్ సైటిస్ట్‌గా సేవలు అందిస్తున్న సృజన మెరుగు మేషీన్ లెర్నింగ్ విభాగంలో తన ఆవిష్కరణల ప్రయాణాన్ని ప్రారంభించారు. ఒకవైపు తన బిడ్డను పోషించుకుంటూనే తనకంటూ ఇక విజయవంతమైన మార్గాన్ని ఏర్పరచుకున్న కథనం ఇక్కడ ఉంది.వినియోగదారులు ఉద్యోగులు సముదాయాల కోసం అమె జాన్ సాధ్యం చేసే అన్నింటినీ ప్రదర్శిస్తూనే అమెజాన్‌లోని విలక్షణ సంస్కృతి ప్రత్యేకమైన ప్రోగ్రామ్‌లు ప్రయోజనాలను ప్రోత్సహించే వేలాది మంది ఉద్యోగులలో ఆమె ఒకరు.ప్రజలను తన చుట్టూ ఉన్న ప్రపంచాన్ని అర్థం చేసుకోవడంలో సృజనకు ఉన్నఅభిరుచిఆమెను తెలంగాణలోని చిన్న ట్టణానికి చెందిన అమ్మాయి నుంచి అమెజాన్‌లో ముఖ్యమైన శాస్త్రవేత్తగా మారింది.